నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి 1
గురువారం 10 ఆగస్టు 2023

హిందీ స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హిందీ అధ్యాపకుడైనటువంటి మహమ్మద్ ఇష్రత్ స్వంతంగా తయారు చేసిన హిందీ స్టడీ మెటీరియల్‌ను కామారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం, కళాశాల ప్రిన్సిపల్ ఎండి అజ్మల్ ఖాన్ చేతుల మీదుగా విద్యార్థులకు బుధవారం అందజేశారు. హిందీని సెకండ్ లాగ్వేజ్‌గా ఎంచుకున్న 60 మంది ఫస్ట్ ఇయర్, 40 మంది సెకండ్ ఇయర్ విద్యార్థులకు అందజేశారు. ఆయన కృషిని నోడల్ అధికారి అభినందించారు. జిల్లా వ్యాప్తంగా పంపిణీ చేయాలని, తద్వారా విద్యార్థులకు మేలు జరిగే అవకాశం ఉందని సూచించారు.

జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-లింగంపేట్

ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని లింగంపేట్ మండలంలోని మెంగారం గ్రామంలో బుధవారం నాయక్ పోడ్ కులస్తులు జెండా ఆవిష్కరించారు. ఆయన చిత్రపటానికి టెంకాయలు కొట్టి నివాళు లర్పించారు. ఆయన చేసిన సేవలు కొని ఆడారు. ఈ కార్యక్రమం లో బాలు , పుట్ట రాములు బాలసాయిలు, బాలపోచయ్య గంగయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


జెండాను ఆవిష్కరించిన నాయక్‌పోడ్ కులస్తులు

నైపుణ్యం పెంపొందించుకుంటేనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

- రాష్ట్ర ఐ.టీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్
- ప్రభుత్వ ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకోవాలని యువతకు పిలుపు
- ఐటీ హబ్, ఇతర అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/నిజామాబాద్ రూరల్


ఐటీహబ్‌ను ప్రారంభించి పూజలు చేస్తున్న మంత్రి కేటీఆర్, వేముల, ఎమ్మెల్యేలు..


ఐటీ హబ్‌లో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

నైపుణాభివృద్ధి కలిగి ఉన్న వారికి ఆయా రంగాల్లో విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని రాష్ట్ర ఐ.టీ, పురపాలక శాఖామాత్యులు కే.తారకరామారావు అన్నారు. ఈ దిశగా యువతను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అనేక నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను కొనసాగిస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. బుధవారం ఆయన నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పర్యటించారు. జిల్లా కేంద్రంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (న్యూ కలెక్టరేట్) సమీపంలో నూతనంగా నిర్మించిన ఐ.టీ. హబ్ ను మంత్రి కేటీఆర్ అట్టహాసపు ఏర్పాట్ల నడుమ ప్రారంభోత్సవం చేశారు. అలాగే జాతీయ ఉపాధి శిక్షణ సంస్థ(న్యాక్) కార్యాలయ భవనాన్ని, దుబ్బ, వర్ని రోడ్డు, అర్సపల్లి ప్రాంతాలలో నిర్మించిన వైకుంఠధామాలను, నగరపాలక సంస్థ నూతన భవనాన్ని, ఖిల్లా రఘునాథ చెరువు మినీ ట్యాంక్ బండ్ లకు ప్రారంభోత్సవాలు చేశారు. మున్సిపల్ కార్మికులతో కలిసి శ్రీ రామ గార్డెన్ లో సహపంక్తి భోజనం చేశారు. ఐ.టీ హబ్‌ను ప్రారంభించిన సందర్భంగా అన్ని విభాగాలను సందర్శిస్తూ వసతి, సదుపాయా లను నిశితంగా పరిశీలించారు. కొత్తగా ఐ.టీ కొలువుల్లో చేరిన ఉద్యోగులతో, బాసర ట్రిపుల్ ఐ.టీ విద్యార్థులతో మంత్రి కేటీఆర్ భేటీ అయ్యారు. వారిని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ ఐ.టీ రంగంలో తెలంగాణ రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి సాధిస్తోందని, అనేక అంతర్జాతీయ సంస్థలు తమ కంపెనీలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తున్నాయని విద్యార్థులకు వివరించారు. నూతన ఆవిష్కరణలతో ముందుకు వచ్చే వారికి ఈ రంగంలో అపారమైన అవకాశాలు ఉన్నాయని సూచించారు. పలువురు విద్యార్థులు రూపొంది ంచిన నూతన ఆవిష్కరణలను మంత్రి కేటీఆర్ పరిశీలించి, వాటి పనితీరు గురించి ఎంతో ఆసక్తితో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఐ.టీ హబ్ లో వివిధ కంపెనీలలో కొత్తగా ఉద్యోగాల్లో నియామకమైన వారికి శు భాకాంక్షలు తెలిపిన మంత్రి కేటీఆర్, ఇది ఆరంభం మాత్రమేనని మునుముందు మరెంతోమందికి ఐ.టీ హబ్ వల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.


కేటీఆర్‌తో ఎమ్మెల్యే బిగాల ఆత్మీయ ఆలింగనం


ఎన్ఏసీ సెంటర్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి

మంత్రి కేటీఆర్ కు ఘన స్వాగతం

అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేసేందుకు బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రానికి విచ్చేసిన రాష్ట్ర ఐ.టీ, పురపాలక శాఖా మంత్రి కే.తారకరామారావు కు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. హెలికాప్టర్ లో ఉదయం 11:45 గంటలకు మంత్రి కేటీఆర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు. రాష్ట్ర రోడ్లు-భవనాల శాఖా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు కే.ఆర్.సురేష్ రెడ్డిలు మంత్రి కేటీఆర్ తో కలిసి హైదరాబాద్ నుండి హెలికాప్టర్ లో వచ్చారు. హెలిప్యాడ్ వద్ద జిల్లా పరిషత్ ఛైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, ఆర్టీసీ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, మాజీ ఎమ్మెల్సీలు రాజేశ్వర్ రావు, వి.గంగాధర్ గౌడ్, రాష్ట్ర మహిళా సహకార సంస్థ ఛైర్ పర్సన్ ఆకుల లలిత, రాష్ట్ర మైనారిటీ కమిషన్ ఛైర్మన్ తారిఖ్ అన్సారీ, మేయర్ దండు నీతూకిరణ్, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ ప్రవీణ్ కుమార్, అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, డీసీసీబీ ఛైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, మార్క్ ఫెడ్ ఛైర్మన్ గంగారెడ్డి, డీసీఎంఎస్ ఛైర్మన్ మోహన్ తదితరులు కేటీఆర్ ను కలిసి పూల మొక్కలు, బొకేలు అందించి ఘన స్వాగతం పలికారు. కట్టుదిట్టమైన పోలీసు భద్రత నడుమ మంత్రి కేటీఆర్ పర్యటన కొనసాగించారు. మంత్రి వెంట ఐ.టీ శాఖ కార్యదర్శి జయేష్ రంజన్, వివిధ శాఖల రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

తెరుచుకున్న బడి

- నవతెలంగాణ కథనంతో
- అధికారుల చర్యలు.. హాజరైన ఉపాధ్యాయుడు

నవతెలంగాణ-మద్నూర్


స్కూల్‌ను తెరిచిన ఉపాధ్యాయుడు..


విధులకు హాజరు

మద్నూర్ మండలంలోని చిన్నతడుగూర్ గ్రామపంచాయతీ పరిధిలోని మహారాష్ట్ర సరిహద్దుల గల ఖరగ్ పాఠశాల.. రెండు నెలలుగా మూసి ఉండటంపై నవతెలంగాణలో బుధవారం ప్రచురితమైన కథనంపై కలెక్టర్ స్పందించారు. విద్యాశాఖాధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో హుటాహుటిన ఉపాధ్యాయుడిని పంపి స్కూల్‌ను తెరిపించారు. గత రెండు నెలలుగా బడి బంద్ ఉండగా.. బుధవారం తెరుచుకోగా.. ముందస్తు సమాచారం లేక పాఠశాలకు పిల్లలు హాజరు కాలేదు. 'బడి బంద్' శీర్షికతో కథనం ప్రచురించి స్కూల్‌ను తెరిపించిన 'నవతెలంగాణ'కు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు.

మా భూములు మాకే కావాలి

అటవీశాఖాధికారులపై తిరగబడ్డ ఎక్కపల్లి వాసులు

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట మండలంలోని ఎక్కపల్లి గ్రామస్తులు బుధవారం అటవీశాఖ అధికారులపై తిరగబడ్డారు. మా భూములు మాకే కావాలని డిమాండ్ చేశారు. ఎక్కపల్లి గ్రామ సమీపంలోని కంపార్ట్మెంట్ నెంబర్ 691 శెట్టిపల్లి సంగారెడ్డి బ్లాకులో ఉంది. అటవీ ప్రాంతం చుట్టూ సి సి టి తీయించి అటవీశాఖ అధికారుల ఆధీనంలో ఉంచుకుంటా మని అటవీశాఖ అధికారులు గత సంవత్సరం ఎక్కపల్లి గ్రామస్తులకు లిఖితపూర్వకంగా రాసిచ్చారు. సంవత్సరం పూర్తయిన అటవీశాఖ అధికారులు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండకపోవడంతో ఆగ్రహించిన ఎక్క పల్లి గ్రామస్తులు బుధవారం గ్రామ సమీపంలో అటవీ ప్రాంతానికి ఇంటికోమనిషి గ్రామస్తులందరూ వెళ్లి అటవీ ప్రాంతంలోని చెట్లను పొదలను తొలగించారు. ఎక్కపల్లి శివార్లు ఇతర గ్రామాలకు చెందిన వారికి గత నెల రోజుల క్రితం పోడు పట్టాలు ఇచ్చారని గ్రామస్తులు ఆందోళనకు దిగారు తమ గ్రామ శివారులో ఉన్న భూములు తమకే చెందాలని మూడు రోజులుగా చెట్లను తొలగిస్తున్నారు ఇటీవల అటవీశాఖ అధికారు అదే భూమిలో గిరిజనులకు పోడుపట్టాలిచ్చారని అధికారులపై తీరుపై మండిపడ్డారు

ప్రారంభోత్సవాల వేళ.. ఎమ్మెల్సీ కవిత ఎక్కడ..?



నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్/నిజామాబాద్‌సిటీ

నిజామాబాద్ నగరంలో బుధవారం మంత్రి కేటీఆర్ పర్యటించి పలు ప్రారంభోత్సవాలు చేపట్టగా.. ఎమ్మెల్సీ ఎక్కడ అని సర్వత్రా చర్చనీయాంశమైంది. ఐటి హబ్ ప్రారంభోత్సవానికి వచ్చిన కేటీఆర్ నిజామాబాద్ పట్టణంలో సుమారుగా 100 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు చేపట్టారు. జిల్లా మంత్రి ప్రశాంత్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే, ఆర్టీసీ ఛైర్మన్ గోవర్ధన్, స్పీకర్ పోచారం, బిగాల గణేష్ గుప్తా తదితర ఎమ్మెల్యేలు అందరూ హాజరైనప్పటికీ ఎమ్మెల్సీ కవిత రాకపోవడంతో గుసగుసలు వినిపించాయి.

అయితే కేటీఆర్ ప్రసంగిస్తున్న సమయంలో.. కవిత రాకపోవడానికి గల కారణం వివరించే ప్రయత్నం చేశారు. సీఎం కేసీఆర్ దగ్గర కూర్చొని నిజామాబాద్ నగరానికి కావాల్సిన అభివృద్ధి పనులపై ఇంకా బడ్జెట్ రాబట్టే ఉద్దేశ్యంతో అక్కడే ఉందని అన్నా కూడా ఏదో మొత్తానికి కవిత రాకపోవడంతో ఆమె అభిమానుల్లో నిరాశ వ్యక్తమైంది.

సంఘటితంగా పోరు చేద్దాం

- క్విట్ ఇండియా స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్


కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ధర్నాలో మాట్లాడుతున్న చంద్రశేఖర్

నవతెలంగాణ-కామారెడ్డి(తాడ్వాయి)

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు సంఘటితంగా పోరాడుదామని, క్విట్ ఇండియా స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందామని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. కేంద్ర కమిటీ పిలుపు మేరకు 9, 10వ తేదీల్లో ఆందోళనల్లో భాగంగా బుధవారం కలెక్టరేట్ ఎదుట మహాపడావ్ (ధర్నా) చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మికులకు నష్టంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 5 అమలు చేయాలని డిమాండ్ చేశారు. 73 షెడ్యూల్ పరిశ్రమల జీవోలను సవరించాలని, రైతాంగానికి పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయొద్దని, నేషనల్ మానిటేషన్ పైప్‌లైన్ విధానాన్ని రద్దు చేయాలని, అసంఘటితరంగా కార్మికులకు పిఎఫ్ఎస్ఐ సహా యూనివర్సిటీ సెక్యూరిటీ స్కీమ్‌ను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు రవీందర్, వెంకట్‌గౌడ్, ఖలీల్ రాజనర్సు, ఆశ వర్కర్స్ జిల్లా నాయకులు ఇంద్ర, రాజశ్రీ మమత, లావణ్య, భాగ్యలక్ష్మి గ్రామపంచాయతీ నాయకులు బాల్ నర్సు శ్యామ్ సంతోష్ రాజయ్య నర్సింలు తదితర కార్మికులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ


వాహనాల తనిఖీ చేపట్టి పేపర్‌లు పరిశీలిస్తున్న పోలీసులు

నవతెలంగాణ-పెద్దకొడప్ గల్

మండ లంలోని జాతీయ రహదారి పోచారం తండా గేటు వద్ద బుధవారం నాడు ఏ.ఎస్.ఐ రాములు వాహనాలను తనిఖీ నిర్వహిం చారు. వాహనదారులు తప్పని సరిగా వాహనం పై ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్లు ధరించాలని సూచించారు. జాతీయ రహదారిపై ప్రయాణం చేస్తున్నపుడు అతి వేగం తో వాహనాన్ని నడపరదాని తెలిపారు. తనిఖీలో ఏ.ఎస్.ఐ రాములు,పోలీసు సిభందులు ఉన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండలంలోని కాసులబాద్ ,తలాబ్ తండాలో నూతన గ్రామ పంచాయితీ కార్యాలయం భవనం, బాబుల్ గావు గ్రామంలో మన ఊరు మన బడి లోబాగంగా నిర్మించిన పాఠశాల భవనం ప్రారంభించడానికి జుక్కల్ శాసన సభ్యులు హన్మంత్ షిండే వస్తున్నట్లు ఎంపీపీ ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమనికి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,గ్రామ పార్టీ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని కోరారు.

ఎక్కడికక్కడ అరెస్టులు


నిజామాబాద్ 5వ టౌన్‌లో

- మంత్రి కేటీఆర్ పర్యటన నేపథ్యంలో వామపక్ష, విద్యార్థి సంఘాల నాయకుల ముందస్తు అరెస్టు, నిర్బంధం
- చీటికిమాటికి అరెస్టులా..? ప్రజాస్వామ్య విలువలు కాపాడాలని నాయకుల హితబోధ


ఆర్మూర్‌లో..

నవతెలంగాణ-విలేకరులబృందం

జిల్లా కేంద్రంలో మంత్రి కేటీఆర్ పర్యటన నేపథ్యంలో పోలీసులు పలువురిని ఎక్కడికక్కడ అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు. పలువురి ఇండ్లకు వెళ్లిన పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. సాయంత్రం వరకు స్టేషన్‌లో ఉంచి అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. అక్రమ అరెస్టుల పట్ల నాయకులు ఖండించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువల్ని విస్మరించి, చీటికిమాటికి అరెస్టులు చేసి నిర్బంధించడం సరికాదని వారన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించకుండా, ఎన్నికల కోసం ఎత్తుగడలతో, ప్రజా సంఘాల నాయకులను నిర్బంధించడం విచారకరమని మండిపడ్డారు. జిల్లాలో రైతు, కార్మిక, విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుండా రాజకీయ పార్టీల నోళ్లను మూయించే ప్రయత్నం ఇంకెన్నాళ్లు చేస్తారని ప్రశ్నించారు.

కంఠేశ్వర్ : మంత్రి కేటీఆర్ పర్యటన నేపథ్యంలో 4వ టౌన్, 5వ టౌన్, 6వ టౌన్, మాక్లూర్‌లో అరెస్టు అయిన కార్యకర్తలను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు స్టేషన్‌లకు వెళ్లి కలిశారు. అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి ప్రజాప్రతినిధులను అడిగే హక్కు ఉంటుంది అలాంటి హక్కులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము అక్రమంగా పార్టీ కార్యకర్తలను నాయకులను అరెస్టు చేయడాన్ని సరైన పద్ధతి కాదని అన్నారు.

ఆర్మూర్ : పట్టణంలో సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి దాసు, శివాజీ, సిపిఎం కుతాడి ఎల్లయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నాగరాజును అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో అక్రమ అరెస్టులు సిగ్గుచేటని, వెంటనే నాయకులను విడుదల చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు నరేందర్ డిమాండ్ చేశారు.

అభద్రతాభావంతో ముందస్తు అరెస్టులు

కంఠేశ్వర్ : ప్రజా ప్రతినిధులు జనంలోకి రావాలంటే విద్యార్థి ఉద్యమ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేస్తే తప్ప వచ్చే పరిస్థితి లేదని తమ తప్పులను కప్పిపుచుకునేందుకే ఈ అరెస్టులు చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోడ అనిల్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్ది సూరి అన్నారు. ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

స్మశాన వాటికకు ఐదు కోట్లు ఇస్తూ పార్టీ ప్రచారానికి అధికారంలోకి వచ్చేందుకు దుబర ఖర్చులు చేస్తున్నారు తప్పా విద్యా రంగానికి కేటాయించే బడ్జెట్లో 0.1 శాతం కూడా కాదు ఈ నిధులు విడుదల కోసం మూడేళ్ళ నుండి నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. విద్యార్థి ఉద్యమాలకు భయపడి అర్ధరాత్రి అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. అరెస్టు అయిన వారిలో ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి మహేష్ తదితరులున్నారు.

ఎన్ఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విపుల్ గౌడ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులను అర్ధరాత్రి వేళ ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.


కమ్మర్ పల్లి : కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకేట రవి, సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకులు సారా సురేష్, ఉట్నూరు బాలయ్యలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో సారా సురేష్ మాట్లాడుతూ... ముందస్తు అరెస్టులను ప్రజాస్వామ్యవాదులు, ప్రజాసంఘాల నాయకులు ముక్తకంఠంతో ఖండించాలన్నారు.


ఎడపల్లి : సీపీఐ(ఎం) నాయకులు రాజు, గంగరాజు, రహీమ థ్, బోధన్ డివిజన్ నాయకులు పోచారం గ్రామానికి చెందిన రవిని పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

కోటగిరి : మండలంలోని బిజెపి, కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిలో బీజేపీ నాయకులు మహేష్, హనుమాండ్లు, కాంగ్రెస్ నాయకులు మన్సూర్ తదితరులు ఉన్నారు.

రెంజల్ : ముందస్తుగా అరెస్టులు చేయడం సరికాదని సిపిఐ ఎంఎల్ ప్రజా పంత మండల కార్యదర్శి నసీర్ ఆవేదన వ్యక్తం చేశారు. రెంజల్ బిజెపి నాయకులు చుక్క రాజు గౌడ్, తెలంగాణ ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నసీర్, పారిశుధ్య కార్మికుల మండల అధ్యక్షుడు పసియోద్దీన్, పారిశుద్య కార్మికులు డి, సతీష్, చిన్న సాయిలు తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకొని, వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు.

బోధన్ : బోధన్ మండలంలోని ఎమ్మార్పీఎస్, సిఐటియు, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ లాంటి వామపక్ష పార్టీ నాయకులను, విద్యార్థి సంఘ నాయకులను బోధన్ రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో ఎమ్మార్పీఎస్ నాయకులు భరత్, గంగాధర్ ,పంచాయతీ కార్మిక సంఘం జిల్లా నాయకులు సాగర్, విద్యార్థి సంఘం నాయకులు సాయికుమార్, ప్రశాంత్, బాలరాజ్ ఉన్నారు.


బోధన్‌లో పలువురి నాయకుల అరెస్ట్


నిజామాబాద్‌లో..

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలో బుధవారం ఎల్లారెడ్డి శాసన సభ్యులు జాజాల సురేందర్ సుడిగాలి పర్యటన నిర్వహించారు. లింగంపేట్ మండలంలోని బోనాల్ గ్రామంలో ఉదయం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం లింగంపల్లి, కన్నాపూర్ తాండ లో శంకర్ నాయక్ కుటుంబాన్ని, ఐలాపూర్ తదితర గ్రామాల్లో బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం లింగంపేట్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద లింగంపేట్, గాంధారి, సదాశివ నగర్ మండల కు సంబంధించిన 108 అంబులెన్స్, అలాగే లింగంపేట్ గాంధారి మండలానికి చెందిన 102 అంబులెన్స్ ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి హిమబిందు, లింగంపేట్ గ్రామ సర్పంచ్ బొల్లు లావణ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్, తహశీల్దార్ చంద్ర రాజేశ్వర్, ఏఎంసి వైస్ ఛైర్మన్ సిద్దిరాంరెడ్డి, మాజీ ఎఎంసి వైస్ ఛైర్మన్ తదితరులు పాల్గొన్నారు.


సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

అంగన్‌వాడీలకు కుళ్లిన గుడ్లు సరఫరా

నవతెలంగాణ-రాజంపేట్


కుళ్లిపోవడంతో రంగుమారిన గుడ్డు

అంగన్వాడీలకు కుళ్ళిన గుడ్లు సరఫరా చేస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. వాటిని పిల్లలకు పంపిణీ చేస్తుండగా.. ఉడకబెట్టిన తర్వాత దుర్వాస వస్తుండటంతో తల్లిదండ్రులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజంపేట్ మండలంలోని తలమడ్ల గ్రామంలో గల ఒక అంగన్వాడి సెంటర్లో ఉడకబెట్టిన గుడ్డు పూర్తిగా కుళ్ళిపోవడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. కుళ్ళిన గుడ్లను తింటే చిన్నపిల్లల ఆరోగ్య పరిస్థితి ఏమవుతుందో అని చిన్నారుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై దోమకొండ సూపర్వైజర్ అనసూయతో మాట్లాడగా మేము ప్రతిరోజు ఏదో ఒక అంగన్వాడి సెంటర్‌ను పరిశీలిస్తామని ఎప్పుడు ఏ అంగన్వాడి సెంటర్లో కూడా ఇలాంటి పరిస్థితి ఎదురు కాలేదని ప్రతిసారి అంగన్వాడి టీచర్లకు గుడ్లు తీసుకునే ముందు వాటిని పరిశీలించాలని ఏదైనా గుడ్డు కుళ్ళినట్టు అనిపించినట్లయితే వాటిని తిరిగి పంపించాలని వాళ్లకు సూచిస్తున్నట్టు చెప్పారు. నేడు తలమడ్ల అంగన్వాడి సెంటర్‌ను పరిశీలించనున్నట్టు తెలిపారు.

వెల్లువెత్తిన ఫిర్యాదులు


దళితులకు 100 యూనిట్ల ఉచిత విద్యుత్‌కు వినతి

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండలం లోని మేనూర్ గ్రామంలో గల సబ్ స్టేషన్ కార్యాలయ వరణంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక బుధవారం నిర్వహించా రు. ఈ పరిష్కార వేదిక సిజిఆర్ ఈ చైర్పర్సన్ కె ఈశ్వరయ్య అధ్యక్షతన జరగగా పరిష్కార వేదికలో ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అందిన ఫిర్యాదులపై పరిష్కార మార్గం ఉంటుందని ఉన్నత అధికారులు ఫిర్యాదుదారులకు హామీ ఇచ్చారు. విద్యుత్ హెచ్చుతగ్గు సమస్యలు విద్యుత్ మీటరు సమస్యలు విద్యుత్ మీటర్ ఎక్కువగా తిరుగుట ఆగిపోవుట కిక్కు కాలిపోవుట స్పిక్ కాలిపోవుట విద్యుత్ బిల్లులోని సమస్యలు ఎక్కువ బిల్లులు వచ్చుట కొత్త సర్వీసులు గాని అదనపు లోడు ఇచ్చుటకు నిరాకరణ లేక జాప్యం ఓవర్‌లోడ్ తదితర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో బి అశోక్ మెంబర్ టెక్నికల్ ఎల్ కిషన్ మెంబర్ ఫైనాన్స్ ఎం రాజా గౌడ్ ఫోర్త్ మెంబర్ ఏడి కామేశ్వర్ ఏడి ఈ రామకృష్ణ ఏ ఈ లు రమేష్ అరవింద్ వీరితోటు బిచ్కుంద జుక్కల్ మండలాల ఏఈలు ఆయా సబ్ స్టేషన్ లో పరిధిలోని కరెంటు వినియోగదారులు వ్యవసాయదారులు మద్నూర్ బిచ్కుంద మండలా లకు చెందిన భారతీయ కిసాన్ సాంగ్ అధ్యక్షులు అధికారులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు నివారణా టీకాలు

నవతెలంగాణ-తాడ్వాయి


పశువులకు టీకాలు వేస్తున్న పలువురు

తాడ్వాయి కేంద్రంలో గ్రామ సర్పంచ్ బండారి సంజీవులు పశువులకు గాలికుంటు నివారణా టీకాల కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డెయిరీ ఛైర్మన్ గంగయ్య, డా.రాంచందర్, సిబ్బంది మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

నిజామాబాద్

2

గురువారం 10 ఆగస్టు 2023

పేదలకు త్వరలో ఇండ్ల స్థలాలు పంపిణీ చేస్తాం

- పీఏసీఎస్ చైర్మన్ ప్యారం అశోక్ రాంరెడ్డి

నవతెలంగాణ-వర్ని(చందూర్)

మండల కేంద్రంలోని అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ ఇండ్ల స్థలాలు త్వరలో పంపిణీ చేస్తామని సొసైటీ చైర్మన్ ప్యారం అశోక్, ఎంపీపీ లావణ్య రాంరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా అనర్హులను తొలగించి, అర్హులైన లబ్ధిదారులకు త్వరలోనే పంపిణీ చేస్తామని తెలిపారు. స్పీకర్ ఆదేశాల మేరకు పనులను ముమ్మరం చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లావణ్య రాంరెడ్డి, పాక్స్ అధ్యక్షుడు ప్యారం అశోక్, ఉప సర్పంచ్ శేఖర్ యాదవ్, మండల సర్వేయర్స్ పోశెట్టి, గణేష్, పంచాయతీ కార్యదర్శి సాయిలు, రెవెన్యూ సిబ్బంది, బొట్టే శంకర్ తదితరులు పాల్గొన్నారు.

దేగాంలో గోదాం ప్రారంభం



నవతెలంగాణ-ఆర్మూర్

నూతన ఆలూర్ మండలంలోని దేగాంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి చెందిన గోదాంను చైర్మన్ కళ్లెం భోజరెడ్డి చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. కార్యక్రమానికి వైస్ చైర్మన్ చేపూర్ రాజేశ్వర్, సర్పంచ్ గడ్డం సరోజ గంగారెడ్డి, ఎంపీటీసీ ఉప్పు అనూష శ్రీనివాస్‌గౌడ్, డైరెక్టర్లు ఆరె రాజేశ్వర్, దూదిగాం ప్రమోద్, కళ్లెం సాయరెడ్డి, ఇంగు గోవర్ధన్, బార్ల సంతోష్‌రెడ్డి, తంబుర్ శ్రీనివాస్, వెల్మ నర్సరెడ్డి, పచ్చుక బీఆర్ఎస్ నాయకులు ఇట్టేడి లింగారెడ్డి, రాజ మల్లారెడ్డి, గ్రామ కమిటీ సభ్యులు సంఘం సెక్రెటరీ తొర్తి మల్లేష్, సిబ్బంది డి.ముత్యం, దేవరాజు, గంగారాం, రాజు రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హామీలను విస్మరిస్తే మరో పోరాటం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు
- నేటి నుంచి విధుల్లోకి జీపీ కార్మికులు
- సమ్మె విరమణ పత్రాలు అందజేసిన కార్మికులు

నవతెలంగాణ-విలేకరుల బృందం



మాక్లూర్ : పోరాటానికి మద్దతు తెలుపుతున్న రమేష్‌బాబు



వర్ని : ఎంపీడీవోకు విరమణ పత్రం అందజేత

మాక్లూర్ : గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు జరపకపోతే మరో పోరాటానికి సిద్ధంగా ఉన్నామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో సమ్మె నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు మద్దతు ప్రకటిస్తూ వారితో మాట్లాడారు. 34 రోజులపాటు సమ్మె నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులతో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జరిపిన చర్చల్లో కార్మికులకు ఇచ్చిన హామీలను 15 రోజుల్లో అమలు జరపకపోతే మరో పోరాటానికి కార్మికుల సిద్ధపడాల్సి వస్తుందని హెచ్చరించారు. తన పరిధిలో ఉన్న సమస్యలను ఐదు రోజుల్లో పరిష్కరించడానికి హామీ ఇవ్వటంతో పాటు కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచటానికి పర్మినెంట్ చేయడానికి హామీ ఇచ్చారని, హామీని అమలు జరపకపోతే గ్రామపంచాయతీ కార్మికులు మరింత పట్టుదలతో ఐక్యంగా పోరాడటానికి సిద్ధపడాల్సి వస్తుందని ఆయన అన్నారు. సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసినంతమాత్రాన కార్మికులు డీలపడే పరిస్థితి ఉండకూడదని ఆయన అన్నారు. ఐక్యంగా మరింత పట్టుదలతో తమ హక్కుల కోసం పోరాడటానికి సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులతో పాటు సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు డి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి : జీపీ కార్మికులు, సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని గత 34 రోజుల నుంచి తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్టు జేఏసీ జిల్లా కన్వీనర్ జంగం గంగాధర్ తెలిపారు.

ఎంపీడీఓకు సమ్మె విరమణ పత్రం అందజేత

వర్ని : మండలంలోని గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెను రాష్ట్ర జేఏసీ కమిటీ పిలుపు మేరకు తాత్కాలికంగా విరమిస్తూ రేపటి నుంచి పంచాయతీ విధులలో చేరుతున్నట్లు వర్ని మండల ఎంపీడీవో బశిరోద్దీన్‌కు సమ్మె విరమణ పత్రాన్ని బుధవారం అందజేశారు. కార్యక్రమంలో కార్మికులు బడ్డక్క సాయిలు, రాజు, సాయిచరన్, గంగారాం, సాయిలు, మారుతీ తదితరులున్నారు.

భీంగల్ : సమ్మెను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు ఎంపీడీవో రాజేశ్వర్‌కు విరమణ పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో అన్ని గ్రామాల పంచాయతీ కారోబార్లు, కార్మికులు ఉన్నారు.

పారిశుధ్య కార్మికులు వంటావార్పు

రెంజల్ : మండల కేంద్రంలో పారిశుధ్య కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మెలో భాగంగా మండల పరిషత్ కార్యాలయం సమీపంలో వంట వార్పు కార్యక్రమాన్ని చేపట్టారు.

దళితుల ఐక్యతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విద్యాసాగర్



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

నవతెలంగాణ-కోటగిరి

దళితుల ఐక్యతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విద్యాసాగర్ అన్నారు. కోటగిరి ఉమ్మడి మండలాల ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నికలు బుధవారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోటగిరి మండలాధ్యక్షులుగా గోపు సాయిలు, పొతంగల్ మండలాధ్యక్షులుగా జ్ఞానేశ్వర్ తదితర కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు నాంపల్లి, మండల నాయకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించాలి

నవతెలంగాణ-భీంగల్

మహిళ సంఘాల సభ్యులు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను ప్రతి నెల వాయిదా ప్రకారం చెల్లించాలని ఐకేపీ ఏపీఎం కుంట శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని తాళ్లపల్లి గ్రామంలోని మహిళ సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళ సంఘాల అభ్యున్నతికి ప్రభుత్వం వడ్డీలేని రుణాలను అందిస్తుందని కనుక ప్రతి సంఘం సభ్యులు ప్రతి నెల సమావేశం ఏర్పాటు చేసుకుని వాయిదా ప్రకారం తీసుకున్న రుణాలను చెల్లించడం వలన ఆ రుణం పూర్తి అయిన తర్వాత మరింత రెట్టింపు రుణాలను అందజేస్తాయని కనుక ప్రతి నెల చెల్లించాలని తెలియజేశారు. అలాగే తీసుకున్న రుణాలతో ఆర్థిక ప్రగతికి చిరు వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో సీసీ పురస్తు నరేష్, మహిళ సంఘల సభ్యులు ఉన్నారు.

కేటీఆర్ సభకు తరలిన మండల నాయకులు

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని వివిధ గ్రామాల నుంచి నిజామాబాద్‌లో నిర్వహించిన కేటీఆర్‌కు సభకు బుధవారం తరలివెళ్లారు. సుమారు 100 మంది నాయకులు తరలివెళ్లారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

నవతెలంగాణ-కోటగిరి

పోతంగల్ మండలంలోని టాక్లీ గ్రామంలో బుధవారం పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధినిరోధక టీకాలు పంపిణీ చేశారు. పశువులకు సీజనల్ వ్యాధులు రాకుండా టీకాలు అందజేస్తున్నట్లు డాక్టర్ సురేష్ తెలిపారు. కార్యక్రమంలో సుధీర్‌గౌడ్, గోపాల మిత్రులు రాము, తుకారాం, డి.సాయిలు, నాయకులు దిగంబర్ తదితరులు పాల్గొన్నారు.

చందూర్‌లో బీసీ హాస్టల్‌ను సందర్శించిన జడ్పీటీసీ

నవతెలంగాణ-వర్ని(చందూర్)

మండల కేంద్రంలోని బీసీ హాస్టల్‌ను బుధవారం చందూర్ జెడ్పీటీసీ ఫ్లోర్ లీడర్ అంబర్‌సింగ్ సందర్శించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దశ గౌడ్, మండల అధ్యక్షులు పోతరాజు శ్రీనివాస్, గుర్ల మల్లయ్య, గుర్ల సాయిలు తదితరులున్నారు.

మామిడిపల్లిలో అమృత మహోత్సవం

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని మామిడిపల్లి గ్రామంలో అమృత మహోత్సవంలో భాగంగా ఆర్మీ జవాన్లను బీజేపీ మండల అధ్యక్షులు రామవాత్ సురేష్ ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టెంటు ఏర్పాటు

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి గృహలక్ష్మి కోసం దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన వారికోసం స్థానిక తహసీల్దార్ శంకర్ బుధవారం టెంటు వేయించారు. దరఖాస్తుదారులు ఇబ్బందులు పడకుండా వేయించడంతో వారు హర్షం వ్యక్తం చేశారు.

గృహలక్ష్మి పథకానికి దరఖాస్తుల వెల్లువ

నవతెలంగాణ-ఎడపల్లి

గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు వెల్లువెత్తాయి. సొంత ఇంటి స్థలం ఉన్నవారికి రూ.3లక్షలు విడతల వారీగా మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో మండలంలోని ఆయా గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు.

కేటీఆర్‌ను సన్మానించిన బాజిరెడ్డి గోవర్ధన్



కేటీఆర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

ఐటీ శాఖ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ నిజామాబాద్ జిల్లాకు వచ్చిన నేపథ్యంలో ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పూల బొకేతో, శాలువాతో ఘనంగా సన్మానించారు.

ప్రపంచ ఆదివాసి దినోత్సవం

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని ఖానాపూర్ గ్రామంలో బుధవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసి నాయకపోడు జిల్లా ప్రధాన సలహాదారులు సింగిరెడ్డి మోహన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివాసీల సంక్షేమానికి నిర్విరామ కృషి చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పుట్ట శ్రీనివాస్, సింగిరెడ్డి సాయిలు, నారాయణ, ప్రశాంత్, హరిబాబు, వన్నెల నడిపి సాగర్, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభకు వచ్చిన వారికి డబ్బులు

- జోరుగా పంపిణీ చేసిన పలువురు నాయకులు
- ఒక్కొక్కరికి రూ.200 నుంచి 400వరకు..

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ నగరంలో ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ బుధవారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల గ్రౌండ్‌లో బహిరంగ సభను నిర్వహించిన విషయం తెలిసిందే. సభకు వచ్చిన వారికి ఆ పార్టీ నాయకులు ఒక్కొక్కరికి రూ.200 నుంచి 400 వరకు డబ్బులు పంపిణీ చేశారు.

బహిరంగ సభకు మంత్రి కేటీఆర్ వచ్చిన సందర్భంగా సభ ఎలాగైనా విజయవంతం కావాలనే ఉద్దేశ్యంతో ప్రతి డివిజన్ నుంచి ప్రజలను భారీ ఎత్తున సభకు తీసుకురావాలని పార్టీ కార్యకర్తలకు అర్బన్ నియోజకవర్గ ప్రజాప్రతినిధి ఆదేశించడంతో.. పలు డివిజన్లలోని రాజకీయ నాయకులు బహిరంగ సభకు భారీ ఎత్తున జన సమీకరణ చేపట్టారు. సభ పూర్తయ్యాక.. రాత్రి 7 నుంచి 7:45 గంటల సమయంలో బహిరంగ సభకు వచ్చిన ప్రజలకు ఒక్కొక్కరికి రూ.200 నుంచి 400 వరకు డబ్బులు పంపిణీ చేశారు. సభకు వచ్చిన వారి పేర్లను ఒక లిస్టులో రాసుకొని సభ ముగిశాక ఒక్కొక్కరికీ డబ్బులను పంపిణీ చేశారు. సభకు వచ్చిన వారికి డబ్బులు ఇస్తామని ముందుగానే హామీ నివ్వడంతో జిల్లా కేంద్రం నుంచి ప్రజలు కేటీఆర్ సభకు భారీ ఎత్తున తరలివెళ్లారని, డబ్బులు పంపిణీ చేయడంతోనే సభ విజయవంతమైందని పలువురు చర్చించుకోవడం గమనార్హం.

అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం



మోపాల్ : అరెస్టయిన మంచిప్ప పోరాట కమిటీ సభ్యులు

నవతెలంగాణ-మాక్లూర్/మోపాల్

మండలంలోని వివిధ రాజకీయ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామని అఖిలపక్ష నాయకులు అన్నారు. మంత్రి కేటీఆర్ పర్యటనను అడ్డుకుంటామనే భయంతో వివిధ పార్టీ నాయకులను, గ్రామ పంచాయతీ కార్మికులను ముందస్తుగా అరెస్ట్ చేయడంపై రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొండ గంగాధర్, న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యుడు కృష్ణగౌడ్, కాంగ్రెస్ నాయకులు, మండల అధ్యక్షులు రవి ప్రసాద్, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

మంచిప్ప పోరాట కమిటీ సభ్యుల ముందస్తు అరెస్ట్

మోపాల్ : జిల్లాకు మంత్రి కేటీఆర్ రావడంతో మండలంలోని మంచిప్ప గ్రామ భూనిర్వాసితుల పోరాట కమిటీ సభ్యులను ముందస్తుగా అరెస్టు చేశారు. శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రతిసారి ఏదో వంకతో తమ కమిటీ సభ్యులను అరెస్టు చేస్తూ మానసికంగా ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. ఆయనతో పాటు ఈశ్వర్ సింగ్ నాయక్, గొల్ల శ్రీనివాస్ యాదవ్, తూర్పు రాజేష్, సుంకరి సతీష్‌ను ముందస్తుగా అరెస్టు చేశారు.

ఎంపీహెచ్‌ఏ(ఎఫ్) నోటిఫికేషన్‌ను రద్దు చేయాలి

- సీఐటీయూ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



మాట్లాడుతున్న నాయకులు



హాజరైన ఎంపీహెచ్‌ఏ(ఎఫ్) ఉద్యోగులు

ఎంపీహెచ్‌ఏ(ఎఫ్) నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) డిమాండ్ చేసింది. బుధవారం నిజామాబాద్ నగరానికి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ వచ్చిన సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షురాలు నూర్జహన్, అధ్యక్షులు సంజు జార్జ్ మాట్లాడుతూ.. వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఎంపీహెచ్‌ఏ(ఎఫ్) ఉద్యోగులకు భర్తీ కోసం ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలని, గత 20 సంవత్సరాలుగా వైద్యా ఆరోగ్య శాఖలో వివిధ స్కీములలో పనిచేస్తున్న ఎంపీహెచ్‌ఏ(ఎఫ్) అందరినీ బేషరతుగా శాశ్వత పద్దతిన రెగ్యులరైజ్ చేయాలని కోరారు. అదేవిధంగా 11వ పీఆర్సీ ప్రకారం వేతన అలవెన్స్‌లు చెల్లించాలని, మెటర్నిటీ సెలవులు 180 రోజులు ఇవ్వాలని, బదిలీలకు అవకాశం కల్పించాలని, రికార్డ్ బుక్కులు సరఫరా చేయాలని, ఆరోగ్యబీమా సౌకర్యం అందరికీ కల్పించాలని, సబ్సిడీతో కూడిన ద్విచక్ర వాహనాలను అందించాలని డిమాండ్ చేశారు.

యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ-భీంగల్/వర్ని(చందూర్)

పట్టణ కేంద్రంలోని బస్టాండ్‌లో యూత్ కాంగ్రెస్ 63వ ఆవిర్భావ దినోత్స వేడుకలను బాల్కొండ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షుడు వాక మహేష్, మండలాధ్యక్షుడు బద్దం అవినాష్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు చరణ్‌గౌడ్, పట్టణాధ్యక్షుడు మహేష్, నాయకులు జాన్సన్, గోపి, లింబాద్రి, సురేష్, నవీద్, గణేష్, అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ జెండావిష్కరణ..

వర్ని(చందూర్) : మండల కేంద్రంలోని జాతీయ యువజన కాంగ్రెస్ 63వ అవతరణ దినోత్సవం సందర్భంగా బుధవారం యువజన కాంగ్రెస్ జెండాను అధ్యక్షులు గుర్ల మల్లయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం యువజన నాయకులు నిత్యం కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో యువజన నాయకులు గుర్ల సాయిలు, మండల ఉపాధ్యక్షులు నీరడి కృష్ణ, యువజన అధ్యక్షులు శ్రీకాంత్ రామవత్, అయూబ్, డప్పు సాయిలు, కల్లూరి శ్రీకాంత్, మక్కల సాయి, ఆదిల్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ అమలుకు తక్షణమే చర్యలు చేపట్టాలి

- డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతు శంతన్
- గోడపత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



పాత పెన్షన్ అమలుకు తక్షణమే చర్యలు చేపట్టాలని డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతు శంతన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని బషీరాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి యుఎస్‌పీసీ చేపడుతున్న దశల వారీ ఉద్యమ కార్యాచరణ గోడ పత్రికను డీటీఎఫ్ నాయకులు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా శంతన్ మాట్లాడుతూ.. 6 రాష్ట్రాలలో పాత పెన్షన్ విధానం అమలు అవుతుందని తెలంగాణలో కూడా పాత పెన్షన్ అమలుకు తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. పీఆర్సీ గడువు గత జూన్ 30తో ముగిసిందని తక్షణమే పీఆర్సీ కమిషన్ నియమించి మధ్యంతర భృతిని, పెండింగ్‌లో ఉన్న డీఏలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఈ నెల 12న నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే ర్యాలీ, ధర్నాలను, సెప్టెంబర్ పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రాజన్న, రాష్ట్ర కౌన్సిలర్ దాసు, జిల్లా కౌన్సిలర్ ధర్మేందర్, ప్రసాద్, ఇమాముద్దీన్, తాటికొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముందు తరాల వారికి ఇతోధిక సహాయం చేయాలి

- ఇందల్వాయి టోల్‌ప్లాజా ప్రాజెక్టు మేనేజర్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ముందు తరాల వారికి హితోధికా సహాయం చేయాలని ఇందల్వాయి టోల్‌ప్లాజా ప్రాజెక్టు మేనేజర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు ఇందల్వాయి టోల్‌ప్లాజా వారు వారి సంస్థ ద్వారా 20 డ్యూయల్ డెస్కులు సీఎస్ఆర్ నిధుల కింద వితరణ చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు మేనేజర్ మాట్లాడుతూ.. ఈ సౌకర్యాలు విద్యార్థులు చక్కగా వినియోగించుకొని చదువుకోవాలని అన్నారు. వారు ముందు తరాలకు కూడా ఇటువంటి ఇతోధిక సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్, సర్పంచ్ చంద్రకళ బాలకిషన్, పైపుల రాజిరెడ్డి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సుధాకర్, జగదీష్, నాగభూషణం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నాళేశ్వర్‌లో 'మేరా మిట్టి మేరా దేశ్'

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని నాళేశ్వర్ గ్రామంలో బీజేపీ నాయకులు మేరా మిట్టి మేరా దేశ్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రాజరాజేశ్వర స్వామి దేవాలయ ఆవరణ నుంచి పవిత్రమైన మట్టిని సేకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామంలో 75 మొక్కలను నాటారు. అనంతరం చేతిలో మట్టిని తీసుకొని పంచప్రాణాల ప్రతిజ్ఞ చేసి ఈ మట్టిని దేశ రాజధాని ఢిల్లీకి పంపడానికి కలశంలో ఉంచారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి, శ్రీధర్, మండల అధ్యక్షులు, సర్పంచ్ సరీన్, గోపి, యోగేష్, పిల్లి శ్రీకాంత్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు రూ.18వేలు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలి

- మంత్రి కేటీఆర్‌కు సీఐటీయూ వినతి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



వినతిపత్రం అందజేసి మాట్లాడుతున్న దృశ్యం

ఆశాలకు రూ.18వేలు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) డిమాండ్ చేసింది. నిజామాబాద్ నగరానికి బుధవారం విచ్చేసిన ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌కు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, యూనియన్ జిల్లా కోశాధికారి రేణుక మాట్లాడుతూ..

ఎన్నో సంవత్సరాల నుంచి ఆశవర్కర్లుగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ, ప్రభుత్వం కొత్తగా పరీక్ష నిర్వహిస్తామని, పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి ఆశావర్కర్స్ సర్టిఫికెట్ ఇస్తామని, ఫెయిల్ అయితే ఆశాలను విధుల నుంచి తొలగిస్తామని ప్రభుత్వం చెప్పడం అన్యాయమని అన్నారు. ఆశల సీనియార్టీని తగ్గించి ఉద్యోగ భద్రత లేకుండా చేయడం తప్ప మరొకటి కాదని, ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని అన్నారు. ప్రతి సబ్ సెంటర్‌లలో, బస్తీదావాఖనాలో పని చేయాలని, ఆశలకు ప్రభుత్వం చెబుతున్న, ఆశలకు కేవలం రూ.9,750 అందిస్తుందని, పనిభారం పెరిగిందని, ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు. అందుకు ప్రతి ఆశకు రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనం అందించాలని, ప్రతి నెల పారితోషికం ఒకటి, రెండో తేదీల్లోనే చెల్లించాలని, టీబీ, లెప్రసీ, కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, 32 రకాల రిజిస్ట్రార్‌లను వెంటనే ప్రభుత్వం ప్రింట్ చేసి సప్లై చేయాలని, క్వాలిటీతో కూడిన ఐదు సంవత్సరాల పెండింగ్ యూనిఫామ్స్ వెంటనే అందించాలని, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, అధికారుల వేధింపులు అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత బస్‌పాసులను వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీపీ బుద్దే సావిత్రి

నవతెలంగాణ-బోధన్

ఆర్టీసీ ఆధ్వర్యంలో వికలాంగులకు ఉచితంగా అందిస్తున్న బస్సు పాసులను పొంది వాటిని సద్వినియోగం చేసుకోవాలని బోధన్ ఎంపీపీ బుద్దెసావిత్రి అన్నారు. బుధవారం సాలూర మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆమె వికలాంగులకు ఉచిత బస్సు పాసులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సాలురా గ్రామంలోని 50 మంది వికలాంగులకు బస్‌పాస్‌ల కోసం అయిన ఖర్చును తాను చెల్లించినట్టు తెలిపారు. దాంతో వికలాంగులు ఎంపీపీకి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆర్టీసీ కల్పిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రైవేటు వాహనాలలో ప్రయాణం చేయకుండా, ఆర్టీసీ బస్సులోనే సురక్షితమైన ప్రయాణం చేయాలని సూచించారు. ఆర్టీసీ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు ఫ్రీ పాసులు, పెళ్లిళ్లకు, శుభకార్యాలకు ఆర్టీసీ అద్దె బస్సులను అందిస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇల్తేపు సాయన్న, గ్రామపెద్దలు బుయ్యన్, సురేష్, ఘంటే లక్ష్మణ్, వికలాంగులు ఎల్మ శివయ్య, సరిడే దత్తు, అభిషేక్, బాలయ్య, విలేజ్ బస్ ఆఫీసర్ మధు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండలంలోని భిక్కనూరు గ్రామపంచాయతీకి మంజూరైన తెలంగాణ క్రీడా ప్రాంగణ స్థలాన్ని బుధవారం గ్రామ ఉపసర్పంచ్ గోనె శ్రీకాంత్ ఆధ్వర్యంలో చదును చేయించారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించేందుకు సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడం అభినందనీయ మన్నారు. క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి గ్రామపంచాయతీకి క్రీడా ప్రాంగణాలను కేటాయించారని తెలిపారు. త్వరలోనే క్రీడా ప్రాంగణం పనులను వేగవంతం చేస్తామని చెప్పారు. ఆయన వెంట ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ ఆనంద్, ఫీల్డ్ అసిస్టెంట్ భాగయ్య, కారోబార్ రాజు, వాటర్ మేన్ తదితరులున్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని కస్తుర్బాగాంధీ గురుకుల విద్యాలయంలో వైద్యఆరోగ్యశాఖ అధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు బుధవారం కేజీబీవి ప్రత్యేక అధికారిని అశ్వినీ ఆధ్వర్యంలో అందజేశారు. మొదటి బహుమతి పదవ తరగతి శ్రద్ద , తొమ్మిదవ తరగతి సుమతి, ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న లక్ష్మికి ప్రశంస పత్రంతో పాటు శాలువాతో మెడికల్, హెల్త్ అధికారులు, సిబ్బంది సన్మానించారు. శ్రద్దతో చదువుకొని ఉన్నత శిఖరాలను చేరాలని అకాంక్షించారు. కార్యక్రమంలో వైద్యులు విఠల్, విక్రమ్ , ఎంఎల్ పిహెచ్ శేషి, రాందాస్, య్మేగేష్, మాదవ్, ఆరోగ్య.బోదకుడు దస్త్రీరాం, కస్తుర్బా ప్రిన్సిపాల్ అశ్వినీ, ఉపాద్యాయునిలు, స్వాతీ, నజీమా, జ్యోతీ, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే కేసీఆర్ లక్ష్యం

- ఎమ్మెల్యే హన్మంత్‌షిండే
- అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

నవతెలంగాణ-పిట్లం

రాష్ట్రంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఆ దిశగా పెద్దఎత్తున నిధులు కేటాయిస్తున్నట్టు ఎమ్మెల్యే హన్మంత్ షిండే తెలిపారు. బుధవారము పిట్లం మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో 108, 104 వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు తెలంగాణలో భాగంగా రాష్ట్రానికి పట్టుకొమ్మలైన గ్రామాల అభివృద్ధి దిశగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర సర్వోతో ముఖాఅభివృద్ధిలో భాగంగా గోడమె గావ్ , చిన్న కొడప్ గల్ , రాంపూర్ (కలన్) గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ 20 లక్షల నిధుల వ్యయముతో నిర్మించిన గ్రామ పంచాయితీ భవనములను ప్రారంభించారు. మార్దండ , ధర్మారం గ్రామాలలో సిడిఎఫ్ అండ్ ఎస్ డి ఎఫ్ నిధుల నుండి పదిలక్షల రూపాయల వ్యయముతో నిర్మించిన బిసి కమ్యూనిటీ భవనాలను ప్రారంభించారు. చిన్న కోడప్గల్ గ్రామంలో ఏపీఐపి అండ్ ఎంపీపీ , 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి విడుదలైన 10 లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్వాడి భావన నిర్మాణ మును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కవిత విజయ్, జడ్పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ లచ్చిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నారం వెంకట్ రామ్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వాసవి రమేష్ , డిసిసిబి డైరెక్టర్ సాయి రెడ్డి , సింగిల్ విండో చైర్మన్లు శపథం రెడ్డి , నారాయణ రెడ్డి , వెంకట్ రెడ్డి , మాజీ జెడ్పిటిసిలు ప్రతాప్ రెడ్డి , కుమ్మ రాములు , ఆయా గ్రామాల సర్పంచులు , ఎంపీటీసీలు , పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ఆస్పత్రికి వచ్చిన 108, 104 అంబులెన్స్‌లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే షిండే

అంబేద్కర్ అందరివాడు ..... ఎమ్మెల్యే

అంబేద్కర్ అందరివాడని ఎమ్మెల్యే హన్మంత్ షిండే అన్నారు. బుధవారం మండలంలోని తిమ్మా నగర్ , చిల్లర్గి గ్రామాలలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి బడుగు బలహీన వర్గాల వారికి ఆశాజ్యోతి గా నిలిచిన మహోన్నతులని వ్యాఖ్యానించారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ స్ఫూర్తితో నేడు బహుజనులు ఉద్యోగ , రాజకీయ రంగాలలో రిజర్వేషన్ల మూలాన వారి స్థితిగతులు మారయన్నారు. ఈ స్ఫూర్తితో యువత ప్రతి ఒక్కరూ సమాజాభివృద్ధికి తోడ్పడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గంగారాం , ఎంపీపీ కవితా విజయ్ , జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు , సర్పంచ్ లు అనిత పండరి , బోయిని రమేష్ , పంచాయతీ సెక్రెటరీ రుక్మిణి , అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బొండ్ల కృష్ణ , ఉపాధ్యక్షులు దావూలి వీరయ్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు


టీకాల కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని పడంపల్లి గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సర్పంచ్ గణేష్ పటేల్ చేతుల మీదుగా బుధవారం వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గణేష్ పటేల్, వెటర్నరీ సిబ్బంది మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్, పశువైద్య సిబ్బంది, పాడిరైతు మలుగొండ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు వేయించాలి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని లింగారెడ్డిపేట్‌లో బుధవారం పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. గ్రామంలో 28 ఆవులకు 195 గేదెలకు వ్యాధినిరోధక టీకాలు వేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బుంగరి రాము, పశుసంవర్ధక శాఖ సిబ్బంది ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, మహిబుబ్ సాయిరెడ్డి, సాయిలు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో మిషన్ ఇంద్రధనుష్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లా రెడ్డి మండలంలోని వెల్లుట్ల, మత్తా మాల, బిక్కనూర్ గ్రామాల్లో బుధవారం వైద్య ఆరోగ్య సిబ్బంది మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమం నిర్వహించి నట్లు మత్తమాల పిఎచ్‌సి వైద్యులు శరత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు పిల్లలకు , గర్భిణి స్త్రీ లకు టీకాలు వేసినట్లు తెలిపారు.ఈ టీకాలు ఆగస్ట్ 7 నుండి 12 వరకు , సెప్టెంబర్ 11 నుండి 16 వరకు , అక్టోబర్ 9 నుండి 14 వరకు వేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క గర్భిణి స్త్రీలు, 5 సంవత్సరాల లోపు పిల్లలు తప్పనిసరిగా వేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వైద్య సిబ్బంది,ఆశ వర్కర్లు,ఏ ఎన్ ఎం పాల్గొన్నారు.


చిన్నారులకు టీకాలు వేస్తున్న సిబ్బంది

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

- జుక్కల్ ఏవో నవీన్‌కుమార్


పంటల సాగుపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

నవతెలంగాణ-జుక్కల్

ఖరీఫ్‌లో పండించే పంటలకు తప్పక సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జుక్కల్ మండల వ్యవసాయాధికారి నవీన్ కూమార్ తెలిపారు. బుధువారం మండలంలోని లొంగన్ గ్రామంలో రైతుల పంటల పొలాలలోకి క్షేత్రస్థాయిలోకి వెళ్లి పెసర, పత్తి, మినుము, సోయా, కంది ఇతర పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ చీడ పురుగుల నివారణ, సస్యరక్షణ యాజమాన్యం, రసాయన ఎరువులు, స్ప్రే మందలు అధికంగా మోతాదుకు మించి వాడకంలో వచ్చే నష్టాలపై అవగాహన కల్పించారు. రసాయన మందులను వాడేముందు వ్యవసాయ సంభందిత ఏఈవోలతో సంప్రదించి వారి సూచనల మేరకు రసాయన ఎరువులు, స్ప్రే మందులు వాడాలని, తమకిష్టం వచ్చి నట్టు వాడద్దని సూచించారు. ఏవోతో పాటు లొంగన్ గ్రామ ఆదర్శ రైతు సదుపటేల్, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయం తెరిపించండి..

- ప్రయివేటులో కొనసాగి.. ప్రభుత్వపరంగా మూతబడింది
- మేనూర్ గ్రామస్తుల ఆవేదన

నవతెలంగాణ-మద్నూర్

మండలంలోని మేనూర్ గ్రామంలో గ్రామస్తులు ఒక కమిటీగా ఏర్పడి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామ యువకులకు మంచి చదువులు అందే విధంగా ప్రైవేట్ పరంగా లైబ్రరీ రోజు వారి సమయపాలనతో కొనసాగించారు. ఇటీవల ప్రభుత్వం మేనూర్ గ్రామానికి లైబ్రరీ మంజూరు చేసింది. ప్రభుత్వ పరంగా మంజూరైన లైబ్రరీ ప్రారంభోత్సవానికి పరిమితమైందని ప్రారంభించిన నాటి నుంచి నేటి వరకు తెరుచుకోవడం లేదని విద్యార్థులకు, యువకులకు బుధవారం గ్రంథాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు కుశాల్ పటేల్ మాట్లాడుతూ.. గతంలో గ్రామస్తులను ఒక కమిటీగా ఏర్పడి లైబ్రరీని ప్రారంభించుకొని కావాల్సిన పుస్తకాలు తెప్పించి స్వచ్ఛందంగా నడిపించుకున్నామని.. ప్రభుత్వ పరంగా ప్రారంభించనప్పటి నుంచి మూతపడే ఉందని అన్నారు. మూతబడిన లైబ్రరీని వెంటనే తెరిపించి గ్రామ యువకులకు విద్యార్థులకు పెద్దలకు లైబ్రరీ చదువులు అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జ్ఞానేశ్వర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.


గ్రంథాలయం ఎదుట విద్యార్థుల, యువకుల నిరసన

చర్చలు సఫలం.. ముగిసిన సమ్మె

- నేటి నుంచి విధుల్లోకి జీపీ కార్మికులు

నవతెలంగాణ-ఎడపల్లి

గత 34 రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారంతో ముగిసింది. బుధవారం నుంచి జీపీ కార్మికులు విధులకు హాజరైయ్యారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో కార్మిక సంఘాల నాయకుల చర్చలు సఫలం అయ్యాయని అందుకే తాత్కాలికంగా సమ్మెను వాయిదా వేసినట్టు కార్మిక సంఘాల జేఏసీ జిల్లా కన్వీనర్ జంగం గంగాధర్ తెలిపారు. కార్మికులకు ఎస్ఐపిఎఫ్ ప్రమాద బీమా గుర్తింపు కార్డులు ఎనిమిది గంటల పని దినం పండగ సెలవులు లాంటి అనేకం వర్తింప చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. సమ్మె విరమించిన వెంటనే తమ పరిధిలో పరిష్కరిస్తామని మంత్రి వివరించినట్లు జంగం పేర్కొన్నారు. ఆర్థికపరమైన డిమాండ్లను సీఎంతో మాట్లాడి సానుకూలంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. సమ్మె విరమించిన వెంటనే పర్మినెంట్ రిటర్మెంట్ బెనిఫిట్స్ తదితర కీలక డిమాండ్లను సీఎం కేసీఆర్‌తో చర్చించి పరిష్కార దిశగా కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. నేడు జిల్లా కలెక్టర్ హనుమంతుకు జిల్లా పంచాయతీ అధికారి జయసుధకు నిరవధిక సమ్మె విరమిస్తున్నట్లు వినతిపత్రాన్ని సమర్పిస్తూ జిపి పారిశుధ్య కార్మికులు విధుల్లోకి చేరుతారని జెఎసి కన్వీనర్ జంగం తెలిపారు.


సమ్మె విరమించినట్టు నోటీసు అందజేస్తున్న నాయకులు

'టైం స్కేల్' ఇవ్వాలి

- సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్


ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న సిబ్బంది

నవతెలంగాణ-లింగంపేట్

తెలంగాణ రాష్ట్రంలో విద్యా శాఖలో పనిచేస్తున్నటువంటి సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ టైం స్కేల్(మినిమం టైం స్కేల్) ఇవ్వాలని లింగంపేట్ మండల సమగ్ర శిక్ష జాక్ అధ్యక్షుడు సంజీవులు డిమాండ్ చేశారు. బుధవారం లింగంపేట్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సమగ్ర శిక్ష జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల మహా ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యాశాఖలో గత 15 సంవత్సరాలనుంచి పనిచేస్తున్నటువంటి సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సామల రాజు, ఉపాధ్యక్షురాలు శ్యామల, సంజీవ్, సంఘ గౌడ్ అశ్విని తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలన

నవతెలంగాణ-కోటగిరి

మిషన్ ఇంద్ర ధనుష్ కార్యక్రమంలో భాగంగా బుధవారం అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎక్సటర్నల్ మానిటర్ ప్రదీప్, స్థానిక మండల ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ కలసి ఎత్తోండ, కోటగిరి గ్రామాన్ని సందర్శించి మిషన్ ఇంద్ర ధనుష్ సెషన్స్ మానిటర్ చేసి రికార్డులు తనిఖీ చేశారు. రోజువారీగా ఇచ్చిన టీకాలు కొత్తగా వచ్చిన యు ఎస్ ఓ యాప్ నందు ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమం నందు ఏఎన్ఎం సరోజ, రోజా, పర్యవేక్షణ సిబ్బంది జ్యోతి ఆశకార్యకర్తలు అనురాధ, సుజాత, స్వప్న, రాంపూర్ ఆశ సుజాత పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గ్రామకమిటీ ఎన్నిక

నవతెలంగాణ-గాంధారి

మండలం లోని గుర్జల్ గ్రామంలో బుధశారం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు పార్టీ మండల అధ్యక్షులు మెగావత్ మోహన్‌నాయక్ తెలిపారు. అధ్యక్షులుగా సొప్పరి చిన్నసంగమేష్, వైస్ ప్రెసిడెంట్‌గా పడమటి తానాజీరావు, జనరల్ సెక్రటరీ యమ్‌డి సహిద్ భాయ్, సెక్రెటరీ స్వామి, సెక్రటరీ డాక్టర్ రాజేందర్ రాజు, ట్రెజరర్ శ్రీనివాస్, సోషల్ మీడియా శేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు సంగెంరాజు, జువ్వాడి మాజీ సర్పంచ్ సాంగయ్య, రాథోడ్ దేవ్ సింగ్, భానోత్ రాజు, గుర్జాల శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


నియామకపత్రం అందజేస్తున్న నాయకులు

'గృహలక్ష్మి' దరఖాస్తుకు గడువు పెంచాలి

- టీజేఎస్ పార్టీ ఎల్లారెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ నిజ్జన రమేష్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

గృహలక్ష్మీ పథకం దరఖాస్తు గడువును ఈ నెలాఖరులోపు వరకు పెంచాలని టీజేఎస్ పార్టీ ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇంచార్జి నిజ్జన రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. దరఖాస్తు చేసుకోవడానికి మూడే మూడు రోజులు సమయం ఇవ్వడం అంటే పేద ప్రజల ఆత్మగౌరవాన్ని కేసీఆర్ ప్రభుత్వం దెబ్బతియ్యడమే అని అన్నారు. గృహలక్ష్మి పథకాన్ని గృహహింస పథకంగా మార్చవద్దని తెలిపారు. మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి చెప్పినదాంట్లో స్పష్టత లేదని, మొదటి దశ రెండో దశ అని కాకుండా పేద ప్రజలు అందరికీ ఇచ్చే విధంగా ఉండాలని అన్నారు. డబల్ బెడ్ రూమ్‌ల గురించి మాట్లాడకుండా ఇప్పుడు ఓట్ల కోసం కొత్త వేశాలు వేస్తున్నారని, పేద ప్రజలపై నిజంగా ప్రేమ ఉంటే దరఖాస్తులు మొదటగా తీసుకొని తర్వాత సర్టిఫికేట్ లు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జాప్యం కారణంగా గృహలక్ష్మి దరఖాస్తులను ఈ నెల ఆఖరి వరకు పొడిగించాలని అన్నారు. మహిళల పేరు మీద పట్టా ఉంటేనే గృహలక్ష్మి పథకం వర్తింపు నిబంధనను తొలగించి పురుషుని పేరు మీద పట్టా ఉన్నా గృహలక్ష్మి పథకం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గృహ లక్ష్మీ పథకం గడువు పొడిగించకపోతే టీజేఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

- పలుచోట్ల జెండా ఆవిష్కరణ.. రోగులకు పండ్లు పంపిణీ
- యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-కోటగిరి/రెంజల్/ఎల్లారెడ్డి

యూత్ కాంగ్రెస్ 63వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. పలు చోట్ల జెండా ఆవిష్కరించగా.. మరికొన్ని చోట్ల రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కోటగిరి, పొతంగల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ పార్టీ కీలకమైందని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మన్సూర్, కాసుల రోహిత్, పుప్పాల అభిషేక్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షాహిద్, ఆయూబ్ తదితరులు పాల్గొన్నారు.

రెంజల్: రెంజల్ మండలం బోర్గం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చిరడి రవి, యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కార్తీకి యాదవ్‌లు యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి యువత అలుపెరుగని పోరాటాన్ని చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు సిద్ధ సాయిలు, ఎల్ కృష్ణ, భూమయ్య, గంగాధర్, బాలా గౌడ్, నాగోల్ల సాయిలు, పార్ధ సుబ్బన్న, గొల్ల గంగాధర్, బాగిరెడ్డి, మధు కృష్ణ ,వంశీ తదితరులు పాల్గొన్నారు.


కోటగిరిలో జెండా ఆవిష్కరిస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో బుధవారం యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంబోతుల సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రేడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు కృష్ణ, గోవింద్,సల్మాన్, అజర్,సురేందర్,సాజిద్, అన్వేష్ ,ప్రవీణ్ గౌడ్,ప్రసాద్,కాంగ్రెస్ యూత్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజల సంక్షేమం



కరపత్రాలు అందజేస్తున్న వడ్డెపల్లి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండలం లోని పెద్దారెడ్డి గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో హత్ సే హత్ జోడోలో భాగంగా గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలపై వివరించారు. కాంగ్రెస్ వస్తేనే గ్రామాలు ప్రజలు అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్ రెడ్డి, నిల రవి తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే అరుణతార

నవతెలంగాణ-మద్నూర్

పీఎం పోస్టల్ ఇన్సూరెన్స్‌ను ప్రతి ఒక్కరూ చేయించుకోవాలని ప్రమాద బీమా రూ.10 లక్షలు పొందాలని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే, కామారెడ్డి బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణా తార తెలిపారు. మండల కేంద్రంలో జీపీ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని పేర్కొన్నారు. అందులో భాగంగా బుధవారం 85 మంది కార్మికులకు రూ.399 పీఎం పోస్టల్ ఇన్సూరెన్స్‌ను చేయించారు. కార్యక్రమంలో మద్నూర్, డొంగ్లి పార్టీ మండలాధ్యక్షులు బి.హనుమాన్లు, ధనుంజయ్ పటేల్, నాయకులు సీహెచ్ హనుమాన్లు, కె.యాదవరావు, శ్రీధర్ పంతులు, అరుణ్ పటేల్, అజయ్ తమ్మేవారు, శ్రీ పాద పటేల్, విట్టల్, వెంకట్ కాలే, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అసత్యపు ప్రచారం మానుకోవాలి

ఏఎంసి చైర్మన్ హనుమంత్ రెడ్డి


నవతెలంగాణ-భిక్కనూర్

కాంగ్రెస్ పార్టీ అసత్యపు ప్రచారాలు మానుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంత్ రెడ్డి తెలిపారు. బుధవారం అయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు అసత్యపు ప్రచారం చేయడం సిగ్గుచేటని, బిఆర్ఎస్ పార్టీ నుండి ఎవరు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు మానుకొవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సాయ గౌడ్, నాయకులు రాజలింగం, రాములు, తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయిలో 'బంగారు తల్లి'

నవతెలంగాణ-తాడ్వాయి

బీ బీ జీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బంగారుతల్లి అనే కార్యక్రమంలో ఒకటైన ప్రేరణ ప్రోగ్రాంను బుధవారం మండల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మీబాయి (బాలికల గురుకుల పాఠశాల) అనుమతితో రాణి (కస్తూర్బా బాలికల పాఠశాల) , గ్రామ సర్పంచ్ సంజీవులు ఆధ్వర్యం లో కార్యక్రమాన్ని నిర్వహించారు. స్కూల్ స్టాఫ్, హెడ్ మాస్టర్, అందరూ ఇలాంటి అద్భుతమైన కార్యక్రమం ద్వారా పిల్లలని ప్రోత్సహిస్తునందుకు బీబీజీ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఉషా, నీరజ పిల్లలను మోటివేట్ చేశారు.


ప్రేరణ కార్యక్రమంలో మాట్లాడుతున్న విద్యార్థి

ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రాజేందర్‌రెడ్డికి సన్మానం

నవతెలంగాణ-కంఠేశ్వర్
బాస్కెట్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఈసీ మెంబర్‌గా ఎన్నికైన మంథని రాజేందర్‌రెడ్డిని నిజామాబాద్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నిజామాబాద్ జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్, రాష్ట్ర బాస్కెట్బాల్ అసోసియేషన్ అధ్యక్షునిగా వ్యవహరిస్తున్న రాజేందర్‌రెడ్డి బాస్కెట్బాల్ ఫెడరేషన్‌లో సభ్యునిగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా పేట సంఘం అధ్యక్షులు విద్యాసాగర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మల్లేష్‌గౌడ్, సంయుక్త కార్యదర్శి గంగామోహన్ తదితరులు పాల్గొన్నారు.

పలు రికార్డులు పరిశీలించిన ఆరోగ్య శాఖ అధికారులు

నవతెలంగాణ-కోటగిరి
మండలంలోని ఎత్తోండ, కోటగిరి గ్రామాలలో బుధవారం ఆరోగ్యశాఖ అధికారులు మిషన్ ఇంద్ర ధనుష్ కార్యక్రమంలో భాగంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ పరిశీలనలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎక్స్‌టర్నల్ మానిటర్ ప్రదీప్, స్థానిక మండల ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ కలిసి ఎత్తోండ, కోటగిరి గ్రామాన్ని సందర్శించి మిషన్ ఇంద్ర ధనుష్ సెషన్స్ మానిటర్ చేపట్టారు. అలాగే మాత శిశు సంరక్షణ కార్డ్సును పరిశీలించారు. వాక్సిన్స్ సకాలంలో శిశువులకు అందచేశారా లేదా అనేది అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సరోజ, రోజా, పర్యవేక్షణ సిబ్బంది జ్యోతి, ఆశకార్యకర్తలు అనురాధ, సుజాత, స్వప్న, రాంపూర్ ఆశ సుజాత పాల్గొన్నారు.

'మిషన్ ఇంద్రధనుష్' పరిశీలన

నవతెలంగాణ-ఆర్మూర్
పట్టణంలోని మామిడిపల్లి ఆరోగ్య ఉపకేంద్రంలో చిన్నపిల్లలకు ఇచ్చే నెలవారి వ్యాక్సిన్లు ఇంతకుముందు పొందని వారికి ప్రత్యేక వాక్సినేషన్ కార్యక్రమాన్ని పట్టణ ఆరోగ్య కేంద్రంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అశోక్ బుధవారం ఆరోగ్య ఉప కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పుట్టిన ప్రతి చిన్నారి నుంచి 16 సంవత్సరాలలోపు ఇచ్చే వ్యాక్సిన్లు అనివార్య కారణాలవల్ల పొందని వారికి తిరిగి ఈ ప్రత్యేక వాక్సినేషన్ డ్రైవ్‌ను జిల్లా వ్యాప్తంగా 12వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ ఆనవాల, ఆరోగ్య కార్యకర్త జక్కుల మోహన్, ఆశా కార్యకర్తలు అరుణ, నవ్య, సుభద్ర, మమత, రమ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటు పనులు ప్రారంభం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి
మండల కేంద్రంలోని హాసకొత్తూర్ చౌరస్తా సమీపంలో మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కోసం పనులు ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా బాపూజీ విగ్రహాన్ని ప్రతిష్టించే గద్దె నిర్మాణం పనులను బుధవారం సంఘ సభ్యుల సమక్షంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు చింత తిరుపతి, క్యాషియర్ పోతు ధరిణి కుమార్, కమ్మర్‌పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు చింత శ్రీనివాస్, గ్రామ శాఖ క్యాషియర్ అన్నం గణపతి రామ్, తదితరులు పాల్గొన్నారు.

అంకాపూర్ గ్రామంలో కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-ఆర్మూర్
మండలంలోని అంకాపూర్ గ్రామంలో పైడి రాకేష్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కంటి వైద్య శిబిరంలో 220 మంది గ్రామస్తులు, 600 మంది విద్యార్థులు కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ డైరెక్టర్ సుచరితరెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం కండ్లకలక వ్యాధి ఒకరి నుంచి ఒకరికి రావడం వలన.. ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించినట్టు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ చైర్మన్ గోపి కృష్ణ, సురేష్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, భూమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన టీయూ ఈసీ మెంబర్, ఏజీపీ

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్
నిజామాబాద్ నగరానికి విచ్చేసిన మంత్రిని తెలంగాణ యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు డాక్టర్ మారయ్యగౌడ్, అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ యెండల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.


మెడికల్ క్యాంపు

నవతెలంగాణ-ఆర్మూర్
లయన్స్ క్లబ్ ఆఫ్ నవనాథపురం ఆధ్వర్యంలో రాంమందిర్ పాఠశాల, బాలికల పాఠశాలలో కండ్ల కలక మెడికల్ క్యాంపును బుధవారం నిర్వహించారు. హెూమియోపతి డాక్టర్ హరీష్ గౌడ్ విద్యార్థులకు కండ్ల కలక గురించి అవగాహన కల్పించి వారికి కండ్ల కలక నివారణ మందులను అందజేశారు. కండ్ల కలక సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. డాక్టర్ సూచించిన విధంగా కంటి చుక్కలు, చేతులతో కండ్లను తాకవద్దని, ఎక్కువగా నీళ్ల తీసుకోవాలని కండ్లకు షెడ్స్ పెట్టుకోవాలని తెలిపారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా, అకారణంగా కురుస్తున్న వర్షాల కారణంగా కండ్ల కలక వంటి ఇన్ఫెక్షన్‌లు పెరుగుతున్నాయని, డాక్టర్ సూచించిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు మోహన్‌దాస్, హేమలత రాం మందిర్ పాఠశాలకు, బాలికల పాఠశాల విద్యార్థులకు వాలిబాల్స్, రింగ్స్ డొనేట్ చేశారు. వీరితో పాటు క్లబ్ కార్యదర్శి చెరుకు ప్రీథ్వీ రాజ్, ప్రోగ్రాం చైర్మన్ కొంగి మనోహర్, లయన్ సభ్యులు సుధీర్ బాబు, జ్ఞానీ చావుల, మ్యాక శ్రీధర్, మల్యాల నర్సారెడ్డి, శ్రీకాంత్, శ్రీధర్, బోగా వెంకటరమణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చలం, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల, హేమలత, అలివేణి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టు సిగ్గుచేట్టు

- ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-కంఠేశ్వర్
నిజామాబాద్ జిల్లాకి ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ వస్తున్న సందర్భంలో విద్యార్థి యువజన నాయకులను (ఎస్ఎఫ్ఐ,డీవైఎఫ్ఐ) అక్రమంగా అరెస్టులు చేయడానికి తీవ్రంగా ఖండిస్తూ ఎస్ఎఫ్ఐ-డీవైఎఫ్ఐ కమిటీల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు విశాల్, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆశీర్వాదం మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని అలుపెరగని పోరాటాలు చేసే విద్యార్థి యువజన నాయకులను ముందస్తుగా అక్రమంగా అరెస్టులు చేయడానికి తీవ్రంగా ఖండించారు. అలాగే ఏదైతే తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం మన ఊరు మన బడి పథకం తీసుకొచ్చింది కేవలం ప్రచారానికే తప్పా.. ఎక్కడ అమలులో కనిపించడం లేదని అన్నారు. స్కాలర్‌షిప్స్, ఫీజు రియింబర్స్‌మెంట్ సరైన సందర్భంలో అందకపోవడం, అదే విధంగా ప్రభుత్వ హాస్టల్లో మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్న సందర్భంలో మంత్రి కేటీఆర్ నిజామాబాద్ జిల్లాకు ఐటీ హబ్ ఓపెన్‌కు వస్తున్న సందర్భంలో విద్యారంగ సమస్యలను ఏ విధంగా పరిష్కరిస్తారో చెప్పకుండా విద్యార్థి, యువజన నాయకులను అక్రమంగా అరెస్టులు చేయడం సిగ్గుచేటని అన్నారు. అలాగే అరెస్టు చేసిన ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులను వెంటనే విడుదల చేయాలని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు దీపిక గణేష్, రాహుల్, డీవైఎఫ్ఐ నాయకులు రాహుల్, నితీన్ తదితరులు పాల్గొన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

ఓటరు నమోదుపై అవగాహన

నవతెలంగాణ-ఆర్మూర్
ఆలూర్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం ఓటరు నమోదుపై అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించినట్టు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కళ్లెం మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ దుమ్మాజీ శ్రీనివాస్, కార్యదర్శి రాజలింగం, ఆర్ఐ రఫీక్ గ్రామస్తులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న అధికారులు

లక్ష్యానికనుగుణంగా మొక్కలు నాటాలి

- డీఆర్డీఏ పీడీ చందర్

నవతెలంగాణ-బోధన్/ఎడపల్లి
బోధన్, సాలూర మండలంలోని ఆయా గ్రామాలకు కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు నాటాలని డీఆర్డీఏ పీడీ చందర్ ఆదేశించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య దినోత్సవం వరకు ఆజాదికా అమత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామానికి రహదారుల వెంట వెయ్యి మొక్కలు నాటాలని సూచించారు. మొక్కలు నాటడంలో, వాటిని సంరక్షించడంలో నిర్లక్ష్యం వహించిన వారిపై తప్పనిసరిగా చర్యలు తీసుకోనున్నట్టు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ పర్బన్న, ఎంపీఓ మధుకర్, ఇంచార్జి ఏపీఓ అల్తాఫ్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ క్షేత్ర సహాయకులు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.


బోధన్ : సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్డీఏ పీడీ చందర్

ఎడపల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరవ విడత హరితహారంలో భాగంగా నర్సరీలో నాటిన మొక్కలను ఉపాధి హామీ క్షేత్ర సిబ్బంది ఇంటింటికీ పంపిణీ చేయాలని డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ చందర్ నాయక్ అన్నారు. మండలంలోని తానాకలాన్ గ్రామ శివారులో గల హరితహారం క్షేత్రస్థాయిలో సందర్శించి మొక్కలను పరిశీలించారు. నర్సరీ కేంద్రాల్లో ఉన్న వివిధ రకాల మొక్కలను ప్రభుత్వ కార్యాలయం ఆవరణలో అలాగే ప్రధాన రహదారి ఇరువైపులా మొక్కల నాటి సంరక్షణ బాధ్యతలను తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అధికారులను ఆదేశించారు. మొక్కలు మానవ మానగడకు ఎంతో దోహదపడతాయని ఆయన గుర్తు చేశారు. ఆయన వెంట ఎడపల్లి ఎంపీడీవో గోపాలకష్ణ, ఏపీఓ శ్రీవాణి, టెక్నికల్ అసిస్టెంట్ జ్యోతి, అసిస్టెంట్ చిన్నరెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

క్విట్ ఇండియా స్ఫూర్తితో
దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్న బీజేపీని గద్దెదించాలి

నవతెలంగాణ-కంఠేశ్వర్
కాంగ్రెస్ భవన్ వద్ద క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి అధ్యక్షతన జాతీయ జెండాను బుధవారం ఎగురవేశారు. అదేవిధంగా జెండా ఎగరవేసిన అనంతరం ఇటీవల గద్దర్ అంతిమయాత్రలో గుండెపోటుతో మరణించిన సియాసాట్ పత్రిక సంపాదకులు జహీర్ అలీ ఖాన్‌కు కాంగ్రెస్ జిల్లా నాయకులు మౌనం పాటించి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షులు తాహెర్‌బిన్ హందాన్, రూరల్ ఇంచార్జ్ భూపతిరెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశవేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. మహాత్మాగాంధీ ప్రారంభించిన క్విట్ ఇండియా ఉద్యమం ద్వారా భారత ప్రజలకు స్వాతంత్ర్యం లభించిందని అన్నారు. కానీ ప్రస్తుతం బ్రిటిష్ వారి వారసులుగా దేశంలో బీజేపీ ప్రభుత్వం మతాల మధ్య చిచ్చులు పెడుతూ దేశ ప్రజల ఐక్యతను దెబ్బతీస్తుందని, స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో దేశాన్ని సమైక్యంగా ఉంచాలని ఎందరో మహనీయులు ప్రాణ త్యాగాలు చేస్తే ప్రస్తుతం బీజేపీ దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తుందని, బీజేపీ దేశభక్తి పనులు ఒక్కటి కూడా చేయకుండా దేశాన్ని నాశనం చేసే పనులు చేస్తుందని ఆయన అన్నారు. ఆనాడు బ్రిటిష్ వారిని భారతదేశం నుంచి పారదోలడానికి క్విట్ ఇండియా ఉద్యమం ఏ విధంగా జరిగిందో ప్రస్తుతం క్విట్ బీజేపీ, క్విట్ బీఆర్ఎస్ ఉద్యమాలు జరగాలని, బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు వేణు రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశ మహేష్, సేవాదల్ అధ్యక్షులు సంతోష్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మలైకా, నగర ఉపాధ్యక్షులు నరేందర్ గౌడ్, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి,


జెండా ఎగురవేస్తున్న నాయకులు

తక్షణమే మధ్యంతర భృతి ప్రకటించాలి

- స్టేట్ టీచర్స్ యూనియన్

నవతెలంగాణ-కంఠేశ్వర్
తక్షణమే మధ్యంతర భృతిని ప్రకటించాలని స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ కోరారు. బుధవారం స్థానిక ఎస్‌టీయూ భవనీలో జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ మాట్లాడుతూ.. జూలై 2023 నుంచి కొత్త వేతనాలు తీసుకోవాల్సి ఉండగా ప్రభుత్వం ఇంతవరకు పీఆర్సీ కమిటీని వేయకపోవడం శోచనీయమని, ఇప్పటికైనా పీఆర్సీ కమిటీని నియమించి, తక్షణమే మధ్యంతర భృతి ప్రకటించాలని, ఆగస్ట్ నెల వేతనాలతో మధ్యంతర భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు పూర్తి చేయాలని తెలియజేశారు. సీపీఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ పోస్టులను నింపుతూ, పండిట్ పీఈటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మేందర్ మాట్లాడుతూ.. 317 జీఓతో జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు ఇబ్బందులు పడ్డారని, జీవో వల్ల తలెత్తే ఇబ్బందుల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవతీసుకొని వారికి న్యాయం చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు టైం స్కేల్ ఇచ్చి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ.. పాఠశాలలో పారిశుధ్య కార్మికులను నియమించాలని, విద్యా వాలంటీర్‌సను నియమించి విద్యావ్యవస్థను పటిష్టం చేయమని, ఉర్దూ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉన్నది కావున వెంటనే తగు ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి రమేష్, జిల్లా ఆర్థిక కార్యదర్శి అఫ్జల్ బేగ్, జిల్లా బాధ్యులు బాలచంద్రం, మహేశ్వర్, శ్రీనివాస్, యాదగిరి, మల్లయ్య, గంగాకిషన్, కాంత రావు, వెంకటేశ్వరరావు, సురేందర్, రత్నాకర్, సాయిబాబా, సనాఉద్దీన్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు శ్రీకాంత్

ప్రజల వద్దకే ఆర్టీసీ సేవలు

నవతెలంగాణ-వర్ని(చందూర్)
మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో స్థానిక సర్పంచ్ బొడ్డోల్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో బోధన్ డిపో మేనేజర్, విలేజ్ బస్ ఆఫీసర్ ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వికలాంగులకు బస్ పాసులు, స్టూడెంట్స్ బస్ పాసులను ఇస్తామని తెలిపారు. బస్ డిపో వరకు వచ్చే ఇబ్బంది లేకుండా గ్రామానికే వచ్చి చివరన అందిస్తారని తెలిపారు. బోధన్ నుంచి మేడిపల్లి గ్రామం వరకు రోజుకు మూడు ట్రిప్‌ల బస్సు సౌకర్యం కల్పిస్తామని మేనేజర్ తెలిపారు. లక్ష్మాపూర్ గ్రామంలో వికలాంగులకు ఐదుగురికి బస్‌పాసులు అందజేసి డీఎంను, సర్పంచ్ బొడ్డోల్ల సత్యనారాయణను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఉమ్మడి వర్ని మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మూడ్ కవిత అంబర్ సింగ్, కారేగాం సర్పంచ్ దేవిసింగ్, మేడిపల్లి సర్పంచ్ రవి, పంచాయతీ కార్యదర్శి నరేందర్ నాయక్, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


బస్‌పాసులు అందజేత

హాసకొత్తూర్‌లో ఆదివాసీ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి
మండలంలోని హాసకొత్తూర్ గ్రామంలో ఆదివాసీ నాయకపోడు సంఘం, యూత్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకొని ఉత్సవాలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా కొమురం భీం విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు పెద్ది కిరణ్ మాట్లాడుతూ.. నాయక్‌పోడుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. విద్యా ఉపాధి, రాజకీయ రంగాలలో ప్రాధాన్యత నివ్వాలన్నారు. ఆదివాసులకు ప్రభుత్వం మూడు ఎకరాల భూమిని ఇవ్వడంతోపాటు లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయక పోడ్ సంఘం మండల అధ్యక్షులు పెద్ది నారాయణ, స్థానిక సంఘం అధ్యక్షులు ప్రవీణ్, సభ్యులు హనుమండ్లు, రమేష్, యూత్ సభ్యులు సృజన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


కొమురంభీం విగ్రహం వద్ద నివాళి

రాష్ట్రంలో కేసీఆర్ జనరంజక పాలన

- షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి
తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ జనరంజక పాలన కొనసాగుతుందని మండల కో ఆప్షన్ సభ్యులు అజ్మత్ హుస్సేన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సహకారంతో గ్రామానికి చెందిన ముగ్గురు నిరుపేద ముస్లింలకు ప్రభుత్వం నుంచి మంజూరైన షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అజ్మత్ హుస్సేన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముస్లింల అభ్యున్నతి కోసం తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతగానో పాటుపడుతున్నారన్నారు. ముస్లింలను అన్ని రంగాల్లో ఎదిగేలా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ముస్లిం మైనార్టీలు ఆర్థికంగా బలపడాలన్నారు. షాదీ ముబారక్ చెక్కుల మంజూరుకు కృషి చేసిన మంత్రి ప్రశాంత్‌రెడ్డికి లబ్ధిదారుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.


షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

కేటీఆర్‌కు ఆత్మీయ స్వాగతం పలికిన ఎమ్మెల్యేలు


కేటీఆర్‌కు ఆత్మీయ స్వాగతం పలుకుతున్న మంత్రి, ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-కంఠేశ్వర్
తెలంగాణ రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు నిజామాబాద్ వచ్చిన సందర్భంగా ఎలీప్యాడ్ వద్ద రోడ్లు రవాణా శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, బిగాల మహేష్ గుప్తా పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికారు.

మగ్గిడి గ్రామంలో సామూహిక సీమంతాలు


సీమంతాలు నిర్వహిస్తున్న సూపర్‌వైజర్

నవతెలంగాణ-ఆర్మూర్
తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మండలంలోని మగ్గిడి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిప్రి సెక్టార్ సూపర్వైజర్ వెంకట రమణమ్మ మాట్లాడుతూ.. వారోత్సవాలలో భాగంగా ప్రతిరోజు అంగన్వాడీ సెంటర్లలో అవగాహన కార్యక్రమాలు సైతం నిర్వహిస్తూ తల్లిపాల విశిష్టతను గర్భిణీలు పాటించవలసిన జాగ్రత్తలను తెలుపుతున్నట్టు చెప్పారు. అంగన్వాడీ టీచర్లు, ఆశకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకంపై అసత్య ప్రచారాలను నమ్మవద్దు

నవతెలంగాణ-ఆర్మూర్
గృహలక్ష్మి పథకంపై పుకార్లను, ప్రతిపక్షాల అసత్య ప్రచారాలు నమ్మవద్దని ఆలూర్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆలూరు శ్రీనివాస్‌రెడ్డి బుధవారం తెలిపారు. ఖాళీ స్థలం ఉంటే ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చునని, గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ మొదటి దశలో అవకాశం రానివారు రెండో దశలో దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. నియోజకవర్గానికి మొదటి దశలో 3000 ఇండ్లు కేటాయించినట్టు తెలిపారు.





సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో రాష్ట్రం సుభిక్షం

- అభివృద్ధి చేస్తే.. కొందరికి గిట్టట్లే
- ఎవరు కావాలో ప్రజలే నిర్ణయిస్తారు
- బహిరంగ సభలో మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/నిజామాబాద్ రూరల్

మూడు గంటల కరెంటు ఇచ్చే పార్టీ.. మత చిచ్చుపెట్టె పార్టీ, 24 గంటల కరెంటు ఇచ్చే పార్టీ.. ఏది కావాలో ప్రజలే నిర్ణయిస్తారని ఐటీ మంత్రి కేటీఆర్ అన్నారు. నిజామాబాద్ నగరంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు చేపట్టి అనంతరం పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటుచేసిన బహిరంగ సభకు హాజరై ప్రసంగించారు. అందరూ బాగున్నారా..... పలకరింపుతో స్పీచ్ ప్రారంభించారు. కెసిఆర్ ఆశీర్వాదం తో రాష్ట్రం ఎంతో సుభిక్షంగా ఉంటుందని అన్నారు. బీగాల గణేష్ గుప్తా ఇల్లు పొలం పనులు ఎలా చేస్తామో అదేవిధంగా నగరంలో అభివృద్ధి పనులు చేశారని అన్నారు. ఐటీ హబ్ అంటే భవనం కాదు ఉద్యోగ కల్పన అని, అమెరికా, హైదరాబాద్ లో ఉద్యోగం కోసం పోవడానికి ఇది మొదటి మెట్టు అని అన్నారు. రాజకీయాలు ఎప్పుడు ఉంటాయి, మంచి గా చదువుకోని తల్లిదండ్రుల లక్ష్యం ఉద్యోగం సాధించాలని యువతకు హితవు చేశారు. న్యాక్ భవనంలో 120 మంది విద్యార్థులకు హాస్టల్ సౌకర్యంతో ఏర్పాటు చేశామని, అక్కడ ప్లంబిగ్, సెంట్రింగ్, నైపుణ్యత శిక్షణ తరగతులు నిర్వహిస్తారని అన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్ లో ఉండే మహాప్రస్థానం కంటే నిజామాబాద్‌లో వైకుంఠ దామం బాగుందని మెచ్చుకున్నారు. బీగాల కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ చేశారు అని, 3000 మందికి, కరోనా కాలం లో భోజనం ఏర్పాటు చేశారు అని, ఈసారి ఎన్నికలలో 55000 మెజార్టీ తో బీగాల గణేష్ గుప్తా ను గెలిపించాలని కోరారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న డ్రైనేజ్ పనులు పూర్తి చేశారని, నిజామాబాద్ నగరంలో మున్సిపల్‌కు టియుఎఫ్ఐడి నిధులు 100 కోట్లు విడుదల చేశారని, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లు నగర ప్రజలకు అందుబాటులో ఉన్నాయని అన్నారు.

బొగ్గుతో ఖిల్లా గోడలపైన 'నా తెలంగాణ కోటి రత్నాల వీణ' అని రచించిన దాశరధిని గుర్తు చేస్తూ, కవుల కోసం నిజామాబాద్ ప్రజలకు కళాభారతి నిర్మాణం జరుగుతుందని అన్నారు. 50 ఏండ్ల లో నిజామాబాద్ నగరానికి ఎవరు చేయలేనంత అభివృద్ధి ఆర్బన్ ఎమ్మెల్యే చేశారని అన్నారు. ఎన్నికల సమయం రాగానే అన్ని పార్టీల నాయకులు సంక్రాంతికి వచ్చె గంగిరెద్దుల వస్తారని అన్నారు. హైదరాబాద్ నుండి వచ్చే సమయంలో ఎటుచూసినా ఆకుపచ్చగా, నిండు కుండల చెరువులు కనిపిస్తున్నాయని వాటిని చూసి సంతోషం కలిగిందని అన్నారు. తెలంగాణ రాకమునుపు బీడు వాడిన భూములు, నెర్రేలు పడిన నేలలు (పగిలిన భూములు) ఉండేవని ఎక్కడ చూసినా రక్తపు (నక్సలిజంతో నెత్తురు) మరకలు ఉండేవని 9 సంవత్సరాలలో అని పోయాయని గుర్తు చేశారు. 60లక్షల వరి ధాన్యం పంట సాగు నుండి 3 లక్షల మెట్రిక్ టన్నుల వారి ధాన్యం పంట సాగుతుందని అన్నారు.

కెసిఆర్ ప్రభుత్వం పెన్షన్ 2000 రూపాయలు అందిస్తుందని బీడీ కార్మికులకు డయాలసిస్ రోగులకు గీతా కార్మికులకు అందరికీ పెన్షన్ అందిస్తుందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంతో ఎంతో అభివృద్ధి జరిగిందని, అభివృద్ధి జరిగితే కొందరికి నచ్చడం లేదు అని, ఎంపీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడు అని, నిజామాబాద్ ప్రజలు ఎంపీ డిపాజిట్లు గల్లంతు చేస్తారని తెలిపారు. ఇన్ని రోజులలో ఒక్క అభివృద్ధి పని చేయలేదు అని, బిజెపి ప్రభుత్వం ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతా తీసుకోమని చెప్పిన, ఏ ఒక్కరి ఖాతాలోకి డబ్బులు రాలేదని, దీనికి ఎంపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 400 రూపాయల గ్యాస్ సిలిండర్ ధర ఇప్పుడు 1200 కు అయిందని, డిపాజిట్లు దక్కకుండా ఇంటికి సాగనంపలని అన్నారు. పిరమైనా ధరల తో ఎలా బతకాలి అని, గల్ల పట్టి అడగండి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కి 50 సంవత్సరాలు ఏం చేయాలే, అప్పుడు ఏమి చేయని వారు, ఇప్పుడు వచ్చి ఏం చేస్తారట అని ప్రశ్నించారు. కెసిఆర్ సంచలన నాయకుడు, రేవంత్ రెడ్డి సంచులు మెసిన నాయకుడు అని అన్నారు. మూడు గంటల కరెంటు కాంగ్రెస్, మత చిచ్చుపెట్టె బీజేపీ, 24 గంటల కరెంటు ఇచ్చే బీఆర్ఎస్ ఏది కావాలో ప్రజలే నిర్ణయిస్తారని అని అన్నారు. మా నాయకులు గల్లీలో ఉంటారని, వారికి మాత్రం ఢిల్లీలో ఉంటారని, ప్రతి పనికి ఢిల్లీకి పోవాలని, కుసోవాలన్నా, లేవాలన్నా ఢిల్లీ వాల్లు చెప్పినట్టు చేయాలే అని ఎద్దేవ చేశారు. అసోంటోళ్లను మీరు గెలిపించాలంటా అని అన్నారు. నిజామాబాద్ నగరంలోని 60 డివిజన్ లకు 60 కోట్ల నిధులు ఇస్తున్నానని కేటీఆర్ ప్రకటించారు. మళ్ళీ వచ్చే ఎన్నికలలో కెసిఆర్ సార్ రావాలి అంటే బీగాల గణేష్ గుప్తాకు ఓటు వేయాలని సూచించారు.

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా వ౨ా ట్లా డ౦ తూ౨ా నిజామాబాద్‌లో ఐటీ హబ్‌తో పాటు నగరంలో ఎంతో అభివృద్ధి జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తుందని, మేము ఎన్నికల కోసం అభివృద్ధి చేయడం లేదని, ప్రజల కోసమే అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, నెక్స్ట్ జనరేషన్ కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. కెసిఆర్, కవిత మాకు ఎప్పుడూ ఒక విషయం చెప్పేవారని వచ్చిన ప్రతి ఒక్కరికీ అన్నం పెట్టెపరిస్థిలో ఉండాలన్న విషయాన్ని గుర్తు చేశారు. గత ఎన్నికల సమయంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు జరుగుతున్నప్పుడు నగరంలో ఎంతో దుమ్ము లేచినా నగర ప్రజల ఆదరణతో ఎన్నికలలో గెలిపించారని అన్నారు. రాష్ట్రం ఇచ్చిన నిధులతోనే నగరం అభివృద్ధి చెందిందని అన్నారు. ఈ అభివృద్ధిని చూసిన తర్వాత నగర పర్యటన చేసి అభివృద్ధి పనులు మరింత జరగాలని కేటీఆర్ ఎంతో కొంత నిధులను మంజూరు చేస్తారని అన్నారు.

వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఐటీ హబ్, న్యాక్ భవనం, ట్యాంక్ బండ్, మున్సిపల్ కార్పొరేషన్ భవనం కోట్లు వెచ్చించి నిర్మించి నేడు ప్రారంభోత్సవం చేసుకున్నామని అన్నారు. గతంలో హైదరాబాద్ లోనే ఐటీ ఉద్యోగాలు ఉండేవి, ఇప్పుడు నిజామాబాద్ లోనే ఐటీ హబ్ ఏర్పాటు చేశారు అని అన్నారు. కేటీఆర్ అందరినీ మెప్పించి రాష్ట్రనికి పారిశ్రామిక రంగాన్ని, ఐటి రంగాన్ని తీసుకువచ్చి అభివృద్ధి చేశారని అన్నారు. రాష్ట్రంలో పంట సాగు అభివృద్ధి జరిగిందని అన్నారు. బీగాల గణేష్ గుప్తా నిజామాబాద్ నగరంలో ఎంతో అభివృద్ధి పనులు చేశారు అని అన్నారు.



కార్మికులతో భోజనం చేస్తున్న మంత్రి కేటీఆర్



సభకు హాజరైన ప్రజలు



కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మంత్రి, మేయర్



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న మంత్రి కేటీఆర్



కేటీఆర్‌కు కలెక్టర్ స్వాగతం